నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శనివారం 18 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 18, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12


- పరకాలలో కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తాం
- చల్లా ధర్మారెడ్డి ఉత్తముడు.. భారీ మెజార్టీతో ప్రజలు ఆయనను దీవించాలి
- పాలిచ్చే బర్రెను వదిలి దున్నపోతును తెచ్చుకుంటరా?
- పరకాల నియోజకవర్గ ప్రజా ఆశీర్వాదసభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- రూ.5500 కోట్లతో పరకాల రూపురేఖలు మార్చాం
- సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గ ప్రగతి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆయన గెలిస్తే రైతుబంధు 16వేలు వస్తది

24 గంటల కరెంటు కొనసాగుతది



# చల్లాను గెలిపిస్తే మరింత అభివృద్ధి

2లో



పరకాల ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

'చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే పరకాల నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుంది.. ఆయన ఎంతో ఉత్తముడు.. ప్రజలు భారీ మెజార్టీతో చల్లాను దీవించాలె' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు. చల్లా ఎప్పుడూ పరకాల నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమే తనవద్దకు వస్తారని, వ్యక్తిగతంగా ఏమీ అడగరని వివరించారు. ఆయన గెలిస్తే రైతుబంధు రూ. 16వేలు అవుతుందని, 24గంటల కరెంటు కొనసాగుతుందని స్పష్టం చేశారు. 'పాలిచ్చే బర్రెను వదులుకొని దున్నపోతును తెచ్చుకుంటారా?' ఆలోచించాలె అంటూ ప్రజలకు సూచించారు. - వరంగల్, నవంబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## బీఆర్ఎస్ సభలో ప్రభం'జనం'

పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజల జేజేలు

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపుతో దండులా కదలివచ్చిన సకల జనులు

గులాబీ వనాన్ని తలపించిన పరకాల నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ

సభ దిగ్విజయవంతం.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

# పరకాల పులకింత..

- మధ్య పేజీలో

పరకాలలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ, ప్రభం'జనం' సృష్టించింది. సీఎం కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు వేలాదిగా ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు జెండాలు, కండువాలతో తరలిరావడంతో సభా ప్రాంగణం గులాబీ వనాన్ని తలపించింది. వేదికపై ఏపూరి సోమన్న కళా బృందం తమ ఆటపాటలతో సభికులను ఉత్సాహపరిచింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా చప్పట్లు, ఈలలతో ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. కార్యక్రమం దిగ్విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నిండింది. - పరకాల, నవంబర్ 17



పరకాల ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

## అభివృద్ధిని చూసి ఆదరించండి



రెడ్యాల గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

12లో

- కాంగ్రెస్ ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకోవడమే..
- ఎవరెన్ని చేసినా గెలుపు బీఆర్ఎస్‌దే..
- మంత్రి సత్యవతిరాథోడ్
- సంక్షేమ పథకాలపై తండాల్లో చర్చ జరగాలి
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత
- బీఆర్ఎస్‌తోనే పేదల కష్టాలు దూరం
- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతం..

కురవి: కంచర్లగూడెం తండాలో మాట్లాడుతున్న ఎంపీ కవిత, చిత్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్



- పచ్చగా ఉన్న పల్లెలపై విషం చిమ్ముతున్నది
- ఆ పార్టీ హామీలను ప్రజలు నమ్మొద్దు
- రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత
- దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమం
- అన్నంపెట్టినోళ్లను ఎప్పటికీ మరువొద్దు
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

2